**ఈవారం కథ**

# మా ఇంట్లో మహా భూతం

– బమ్మిడి జగదీశ్వరరావు

"డిం గ్‌డాంగ్
వాలి సమయం ఆల్లు గంటలు"

తెల్లవారింది. ఆ రోజుకీ వాడి ఎడ్వర్‌టైజ్‌మెంట్లకూ! అమ్మ తమ్ముడి బుల్లి బుల్లి మాటలకు మురిసిపోతోంది. టి.వి. అడ్వర్‌టైజ్‌మెంట్లను అంత చక్కగా కంఠోపాఠం చేసుకున్నందుకూ వాడి జ్ఞాపకశక్తికీ నాన్న నవ్వుతున్నారు.

లావణ్య మాత్రం దుప్పటి ముసుగు చోటు నుండి పక్క మీద నుండి లేవకుండానే గమనిస్తోంది.

"సరూ... కాఫీ.." నాన్న అవులిస్తూ– తమ్ముడు మళ్ళీ అందుకున్నాడు.

"...చిక్కనిది... కమ్మనిది... ఉవి కలమైంది కూడా..." వాడి మాటలు పూర్తికాలేదు. అప్పటికే అమ్మ స్టవ్వు వెలిగించి వుందేమో కాఫీ తెచ్చి ఇచ్చింది.

"నాన్ననీ... నన్నూ... అక్కనూ... అమ్మమ్మనూ ఇంతమందిని ఎలా మెప్పిస్తావు నాదినా... సాలీ... అమ్మా..." తమ్ముడు అమాయకంగా అందంగా ముఖం పెట్టి అడిగాడు. దాంతో అమ్మ కూడా ఆ సన్నివేశంలో లీనమయిపోయి "మా వుట్టింటి మండి తెచ్చాగ..." అంది.

వెంటనే నాన్న అందుకున్నారు.

"మీ యమ్మ తెచ్చిందిరా బూడిద!... కాఫీ పొడేమిటి కారం మిరియాలు పసువు పంచదార... బియ్యం మండి.."

"ఆ జీవితాంతం మీకు బాకీ పడున్నారు... అన్నీ పంపించడానికి..." అమ్మ గొంతు ఇందాకటిలా లేదు.

"అందరూ లోకంలో బాకీ పడో... బాగుపడమనో పంపుతున్నారు..."

"మనకూ నాలుగేళ్ళు పంపారు"

"వలభై ఏళ్లు పంపినట్టు ఫీలవుతావేం? అలాగైతే మా ఆఫీసులో జీతాలతోటే బతికేవాళ్ళని చేతి వేళ్ల మీద లెక్క పెట్టొచ్చు. అత్తమామలు వుండీ లేనోళ్లలో నేమా ఒకడ్ని..."

"మా అమ్మ నాన్నలు చచ్చారు అనేగా మీ ఉద్దేశం..."

"వుండీ ఉపయోగం లేనప్పుడు అంతే..."

"ఛీ..." అమ్మ ఛీత్కారంతో గొంతు లోంచి ఏ మాట రాకపోగా, కళ్లనీళ్ళు తిరుగుతుంటే వంట గదిలోకి వెళ్ళిపోయింది.

నాన్న మామూలుగానే వున్నారు.

తమ్ముడు ఎందుకో ఏ అడ్వర్‌టైజ్‌మెంటూ ఎత్తుకోలేదు.

లావణ్యకు ఇంక పడుకోబుద్ధి వెయ్యలేదు. పడుకున్నా 'ఆడపిల్లవి ఇంతవేళ వరకు నిద్రా...' అని తగువు తనవైపు తిరిగిపోతుందనీ తెలుసు. అందుకనే లేచి పక్కలన్నీ సర్దింది.

'చిన్నూ'... పిలచి తమ్ముడికి బ్రెష్షూ, పేస్టు ఇచ్చింది లావణ్య. తనూ బ్రెష్ నోట్లో పెట్టుకొని అరుగు మీద కూర్చుంది.

"మీ నోటిలోని దుర్వాసన పోగొట్టేందుకు.. జెల్‌తో జిల్ జిల్‌గా..." వాడి వరుస మళ్ళీ మొదలు కాకముందే అమ్మ కోపంతో కేక పెట్టింది, ఆగిపోయాడు. నోరు కడుక్కున్నాక అమ్మ హార్లిక్స్ తమ్ముడికి ఇచ్చింది. వాడు విటమిన్స్, మినరల్స్ అంటూ కేటలాగు చదువుతున్నాడు. ఏదో దండకం చదువుతున్నట్టే! వాడి వాలకం చూసిన అమ్మకు కోపం పోయి నవ్వు వచ్చింది. అయినా పెదవి చాటున దాచేసింది.

తరువాత వాడు స్నానం చేస్తున్నప్పుడు– చర్మాన్ని కాపాడేదని, పెన్ను తీస్తే దాని మీద... షూస్ తొడుక్కుటూ... టీ.వి. కట్టేసినా నోరు విప్పేసినట్టే వాగివాగి కాన్వెంటుకు వెళ్ళాడు.

నాన్న డ్యూటీకి వెళ్ళారు.

అమ్మతో లావణ్య మిగిలింది ఇంట్లో.

"ఇంకెన్నాళ్ళు బడి మానేస్తావ్?" అమ్మ అడిగింది. లావణ్య సమాధానం చెప్పలేకపోయింది. తల్లి కళ్ళలోకి చూడలేకపోయింది.

అమ్మ లావణ్యను మరేమీ అనలేదు.

లావణ్య కూరలు తరుగుతూ కూర్చుంది. తలచుకున్న కొద్దీ గుండె తరుక్కుపోయేలా జరిగిన విషయాలన్నీ గుర్తుకు వచ్చాయి.



తను తన ఏడవ తరగతిలో ఫస్టు కాకపోయినా, ఫస్టు క్లాసు తెచ్చుకున్న పిల్లల వరుసలో మాష్టార్లే లెక్కకట్టి నిలబెట్టారు. రోజూ బడికిపోయేది. ఆ విషయంలో తనే ఫస్టు. అలాంటిది నెలరోజులుగా వెళ్ళబుద్ధి వెయ్యడం లేదు... వెళ్ళడానికి ధైర్యం చాలడం లేదు.

నెలికిగా అందరూ నవ్వడం గుర్తుకు వచ్చింది.

"వాంతులా...! నీకా... ఈ కాలం పిల్లల్ని నమ్మకూడదు. పది పన్నెండేళ్లు వస్తే చాలు... అయినా మనకెందుకు..."

"అమ్మ నాన్నలకి కబురెట్టండి... ఏం తిందో? నట్టి వాంతులో కావో...?"

"నట్టివో... గట్టివో డాక్టరుకి చూపెడితే సరి..."

"అనవసరమైన మాటలు వద్దు.. చిన్నపిల్ల"

మేష్టర్ల బోధనలు అయ్యాయి. ఆడపిల్లలంతా ఏదో జరగకూడనిది జరిగినట్టు చూపారు. దగ్గరగా నెడితే మరింత దూరమయ్యారు. అసహ్యంగా చూపారు. అనహానంతో చూపారు.

మగపిల్లలు గుసగుసలు... నవ్వులు... చెవులు కొరుక్కోవడాలు! అంతకు ముందురోజే ఓ అబ్బాయి క్లాసులోనే దొడ్లోకి వెళ్ళి, నిక్కరూ క్లాసూ పాడు చేసినపుడు లేని గోల అంతా తను వాంతి చేసుకున్నందుకే...

కాంపెస్ బాక్సులో మిగిలిన చింత కాయలు!

మేష్టార్లూ అమ్మగార్లూ అర్థమయి అవని ప్రశ్నలు. ఎందుకనో లావణ్యకు

మా ఇంట్లో, మీ ఇంట్లో... మనందరి ఇళ్ళలో ఇప్పుడొక మహాభూతం వుంది. ఆ భూతం మధ్యతరగతి మనుషుల్ని ఆవహించింది. 'అది కొను', 'ఇది కొను' అని ఆ భూతం చెవులు హోరెత్తేలా చెబుతూంటే అప్పు చేసి కొంటున్నాం. నిజానికి ఆ 'భూత హింస' అంతేనా?



ఏడుపు తప్పించి ఏమి సమాధానం చెప్పాలో తెలిసింది కాదు.

ఇంటికి కబురు వెళ్ళింది.

అమ్మ మాత్రమే వచ్చింది, నాన్న ద్యూటీ వల్ల రాలేదేమో? అమ్మ వస్తూనే ఎవరు ఏం చెప్పారో తెలీదు... అది ఏడుపో... ఉక్రోషమో... ఏమో గాని ముందూ వెనుకా చూడకుండా ఎవరు ఆపినా ఆపకుండా లావణ్యను జుత్తు పట్టుకొని ఇంటిదాక ఈడ్చుకువెళ్ళింది. అమ్మ చేతులు నొప్పేట్టేదాక కొట్టింది. తరువాత ఇరుగూ పొరుగూ వచ్చారు. ఆపారు, ప్రశ్నలు మొదలుపెట్టారు.

చింతకాయలు తినడం తప్పని తెలీదు. చింతకాయల్లో 'సి' విటమిన్ వుంటుందని మాత్రం తెలుసు. అందుకనే పాలు తీసుకువచ్చిన తాత చాటుగా ఇచ్చినవి అభిమానంగా తీసుకుంది. అన్నం తిని స్కూల్‌కు వెడుతూ దార్లో చింతకాయలు తింది. స్కూల్లో తినకూడదని గబగబా తింది. పులుపుగా వుందని కళ్ళు మూసుకు చప్పరించి గుటుక్కున మింగింది.

ఓ అరగంటకల్లా... వంట్లో ఎందుకో తిప్పినట్టయింది. డోకు వచ్చింది. ఆపుకోబోయింది. వల్లకాలేదు.

ఇప్పుడు కూడా ఏడుపుని ఆపుకో ~డం లావణ్య వల్లకాలేదు. అందుకనే లేచి అమ్మకు ముఖం చూపించకుండా ముందు గదిలోకి వెళ్ళిపోయింది.

కొద్దిసేపటికి లావణ్య కోసమని నీరజ వచ్చింది. తన పుట్టిన రోజని, అందుకే స్కూల్‌కు వెళ్ళలేదని చెప్పింది. చాక్లెట్లు ఇచ్చింది. తను వేసుకున్న కొత్త గౌను గురించి చెప్పింది.

లావణ్య వినేదే గాని నోరిప్పలేదు.

"మన పరీక్షలు నెల రోజులే వున్నాయి. సెవెన్త్ పబ్లిక్ గదా! నువ్వు ఈ నెలంతా రాలేదుగాని మన సిలబసు అయిపోయింది. సైన్సుకి చిన్న, ఇంగ్లీషుకు మొన్న చప్పట్లు కొట్టాం..." నీరజ చెప్తూ లావణ్య కళ్ళలోకి చూసి, ఏం కనిపించిందో, మరేమి అనిపించిందో ఆగిపోయింది.

కొద్దిసేపటి తరువాత నెమ్మదిగా నీరజ మొదలుపెట్టింది.

"... లావణ్యా... మరేమొచ్చి మీ పాలాడు చెప్పాడులే... మరేం కాదులే..." పదాలు వెతుక్కుంది నీరజ. లావణ్య కన్నార్పకుండా చూస్తోంది.

"... మన క్లాసులో లక్ష్మి అనిత, నేనూ ఎంత బాధ పడ్డామో తెలుసా? నీ గురించి. మరెప్పుడూ చింతకాయలు తినకూడదనుకున్నాం. కాని సరసలేదూ... అదే మన క్లాసులో చివరి బెంచీ పెద్ద పిల్ల... తను చెప్పింది... అమ్మ అయే ముందు వాంతులు వస్తాయిట. 'మొన్న టి.వి.లో వచ్చిన 'పిక్చరులోనూ, ఆ మొన్న చూసిన సినిమాలోనూ చాలావాటిల్లో అవి చూపించేవాడు కదా?' అందనుకో... మేమూ అవి చూపాము. ఏమిటో..." అని ఆగిపోయిన నీరజ. తను చూసిన గర్భవతుల గురించి వారు తిన్న తీరు గురించి గుర్తొచ్చి చెప్పకుండా వుండలేకపోయింది. చెప్పాకే వెళ్ళిపోయింది.

పెరటి గదిలోంచి అమ్మ కేకతో లావణ్య కూర్చున్న చోటు నుంచి లేచి వెళ్ళింది. అమ్మ అన్నం పెట్టింది. తను కూర్చుంటే అమ్మని పక్కింటి ఆంటి 'వంటయ్యిందా' అంటూ కేకవేసింది వీధి గుమ్మంలో నిలబడి. 'ఆ...' అంటూ అమ్మ జవాబిస్తూ అవతలకి వెళ్ళింది.

లావణ్య అన్నంలో చెయ్యి పెట్టి కలుపుతోంది.


"రండి... రండొదినగారూ" అమ్మ ఆహ్వానంతో ఆవిడ ముందల గదిలోకి వచ్చింది. ఇద్దరూ చెరో కుర్చీలో కూర్చోవడం తలుపు సందు నుండి లావణ్యకు అగుపిస్తోంది. వారి సంభాషణ కూడా స్వల్పంగా వినిపిస్తోంది.

అన్ని మాటల్ని దాటి, లావణ్య స్కూల్ దగ్గర ఆగింది ఆవిడ. అమ్మ తనను గురించే చెప్పింది. ఆవిడ అంది "... అయినా మీ లావణ్యది ఉబక శరీరం. నీరు మనిషి. మీ తత్వమే. అందుకే పన్నెండేళ్ళకే అలా వుంది. అయినా పాపం పుణ్యం భగవంతుడికి ఎరుక గాని, ఆడపిల్లకు ఓ ముద్ద తక్కువ చేసి పెట్టాలి. ఏపుగా పెరిగినా అంతకంటే ఒడ్డూ పొడుగూ అన్నీ వున్నవాణ్ణి చూడాలి. దొరుకుతాడో లేదో? అన్నీ కుదరాలంటే కుదరవు. ఆడపిల్ల పొట్టిగా మామూలుగా వున్నా పరవాలేదు. పొడుగుటోళ్ళకి పొడుగుటోళ్ళని చూడాలి. లావుగుంటే పెద్ద వయసయినట్టుగా కనిపిస్తాం... అందుకే మా పెద్దదానికి మా చిన్నాడికి వేసినంత రొండు ముద్దలే పెడతాము..."

లావణ్యకు అన్నం మెతుకులు గొంతు దిగలేదు. చెయ్యి అడ్డం మానేసింది. పెద్దగా ఊపిరి తీయడం మొదలు పెట్టింది.

చాలాసేపటికి అమ్మ వచ్చింది. "ఇంకా తినేదేమి? ఆకలి లేకపోతే వుంచీ... అన్నం ముందల పెట్టుకొని కూర్చోడమెందుకు?" అంది.

లావణ్య లేచి చెయ్యి కడుక్కుంది. క్రికెట్ వుందని ద్యూటీకి ఆఫ్ డే




సీను చెప్పవయ్యా!

డైరెక్టర్ కేకలు వేసాడు.
"ఏడయ్యా ఆ హీరో. ఇంకా రాడేమిటి?"
"ఎవరితోనో మాట్లాడుతున్నారు సార్. డూప్ చేత చేయించుకోండి అంటున్నారండీ"
"ఇది శోభనం సీనని చెప్పవయ్యా... ఎగురుతూ వస్తాడు."

– కె.వి.మధుసూదనరావు

సెలవు పెట్టి వచ్చారు నాన్న. వర్షం కారణంగా వాయిదాని తిట్టుకుంటూ కూర్చున్నారు.

సాయంత్రమయింది.

తమ్ముడు చిన్నా వచ్చాడు. "మా యుకేజీ, యల్కేజీ వాళ్ళకు లేవు క్లాసులు లేవు" అన్నాడు. నాన్నారి పక్కనే కూర్చున్నాడు. టి.వి.లోని అడ్వ ర్టైజ్‌మెంట్లని ఆసక్తితో వింటూ వాటి కంటే ముందే పరిగెడుతున్నాడు.

వాడికి 'ర' పలకడం ఇంకా రాలేదు. బదులుగా 'ల' వస్తుంది. అందు కనే ఆదోరకంగా ముద్దొచ్చేటట్టు వుంటాయి. లావణ్య తమ్ముడ్ని తదే కంగా చూసింది. ఇష్టంగా చూసింది. వాడు ముందూ వెనకాచూడడం లేదు. తన వాగుడు తనదే. అంత లోనే లావణ్యకు తమ్ముడ్ని గురించి దిగులేసింది. ఆ దిగులు వెనుక వున్న కథా జ్ఞాపకానికొచ్చింది.

ఏడాదిన్నర క్రితం ఏమో... చిన్నా నడక నేర్చుకున్న రోజులు... చిలక పలుకులు పలికిన రోజులు. అప్పుడూ వాడికి టీవీ పిచ్చి... అడ్వర్టైజ్‌మెంట్ల పిచ్చి, అసలు వాడు చిన్నతనం నుంచి టీ.వి. ఇంటరెస్టుగా చూస్తాడని ఎరిగి నవాళ్ళు గొప్పగా చెప్తారు.

అప్పుడు కేబుల్ టీవి కనెక్షను ఇచ్చారు. ఎన్నో ఛానల్స్! ముఖ్యంగా స్టార్ అంటే ఇంటరెస్టుగా అందరికీ వుండేది. ఇంగ్లీషు సినిమా ఫైటిం గులూ ఇలాంటి అలాంటివి కాదు, తలలు పగులగొట్టుకోవడం... తుపా కీతో కాల్చినుకోవడం.. ఎవ్వడు ఎవడు ఎవడ్ని చంపేస్తాడో తెలీదు. .. ఆదివారం పూట వచ్చే హైద రాబాద్ తెలుగు సినిమాలు ఇంచు మించు అలాగే వుండేవి. ఇవన్నీ ఒకెత్తు అయితే ఎంటివి, స్టార్ ప్లస్ ఒక ఎత్తు! ఎంటివి నాన్న వేసేవారు. అమ్మ వద్దనేది. గొడవ. 'ఎమ్టీవి ప్రోగ్రా ములు తయారుచేసేవారే తమ పిల్లల్ని అవి చూడనివ్వర'ని అమ్మ ఎక్కడ విందో గాని వాదించేది. అది ఆ తర్వాత ఆగిపోయింది. 'కాని తొంద రలోనే పూర్తిగా(?) మన భారతీయ స్టయిల్లో వస్తుంది' నాన్న గొప్పగా చెప్పే వారు.

మొత్తానికి చిన్నాగాడు నాన్న పక్కలో చేరేవాడు. లావణ్యను మాత్రం పోయి చదువుకోమనేవారు నాన్న. తమ్ముడికయితే ఏం తెలీదని చూడ నిచ్చేవారు. కళ్ళకి దెబ్బ అని ఎవరో అన్నా, కదిలిస్తే ఏడ్చేవాడు. చందమా మను చూపించినట్టు టీవిని చూపించి అమ్మ అన్నం కూడా తినిపించేది.

ఓరోజు 'ప్రైమ్ స్పోర్ట్సు'లో వచ్చే అమెరికన్ బాస్కెట్‌బాల్, వరల్డ్ రెజ లింగ్ ఫెడరేషను కుస్తీపోటీలు 'డబ్ల్యు. డబ్ల్యు.ఎఫ్' చూస్తున్నారు. 'ఇవేం ముష్టి యుద్ధాలు? దున్నపోతుల్లాగ' అమ్మ చూడలేక తిట్టేది. లావణ్యకు భయం వేసింది. చూసాక కూడా ఏదో... వది లేది కాదు. వీరసం వచ్చేది... మనసు కలిచివేసేది. చిన్న మాత్రం అవి చూస్తూ మంచం మీద గెంతేవాడు. చేతులు తెరమీద కన్పించినట్టే ఎటుప డితే అటు కదిపేవాడు. కాళ్ళు కూడా... నాన్న నవ్వు.

ఇంతలో– చిన్న బలంగా నాన్న చెంప మీద కొట్టి కళ్ళు మూసు కుని తిరిగే ఫోర్సులో మంచం మీద నుండి ఫల్టీ కొట్టి కింద పడ్డాడు. ఆ దెబ్బకు నాన్నకు కళ్ళంట నీళ్ళు తిరి గినా తమ్ముడికి తల బొప్పి కట్టడం అటుంచి ఓ, పదినిమిషాలు పలుకు లేకుండా అయిపోయాడు. తరువాత తేరుకున్నాడు. ఆసుపత్రికి రెండ్రోజులు తిరగాల్సి వచ్చింది.

"లావణ్యక్కా... చిన్నా..." పిలు పుతో పాటే వచ్చినవాళ్ళు వచ్చినట్టు వాలేరు రవళి, రంజని. పిన్ని కూడా వచ్చింది.

చిన్నా తన వాగుడు ఇటు తిప్పాడు.

"మీ సూటుకేసు ఏది? ఇప్పుడు తక్కువ ధరలో దొరుకుతుంది..."

"వీడు మారలేదే అక్కా, బాగా ప్రాక్టీసు చేస్తున్నాడు... వెరీ గుడ్‌రా చిన్నా..." రవళి, రంజని పోటీ పడి ముద్దులాడారు. పిన్ని కూడా!

లావణ్య నిరాసక్తంగా టీవీలోకి చూసింది. ఆ ప్రసారాలు చూసే కొద్దీ ఏదో ఆలోచన మొదలయ్యింది. దానికి మొదులు కడా లేదు.

కాఫీ పొడి నుండి కట్ డ్రాయరు వరకూ... బట్టలుతుకే సబ్బు నుండి బాత్‌రూమ్ కడిగే పౌడరు వరకూ... అన్నింటికీ ఆడవాళ్ళనే చూపిస్తున్నారు. అమ్మలాగే అందరు ఆడవాళ్ళు కాఫీ కలుపుతారు, అందిస్తారు, అంట్లు తోముతారు, బట్టలుతుకుతారు. అన్నీ అమర్చినాక, నాన్నగారు మెచ్చుకోరు గాని... ఆ మగాళ్ళు మెచ్చుకుంటారు. నవ్వుతారు. గుర్రం మీద ఊరేగిస్తారు. అంతకుముందే ఫీ కొట్టినా!

ఆ రాత్రి అందరూ పడుకున్నా లావ ణ్యకు మాత్రం నిద్ర పట్టలేదు. నిద్ర వస్తూనే ఆగిపోయింది. పిన్ని మాటలు ఆపేసాయి.

పిన్ని ఏమంది?

"...అక్కా! లావణ్య విషయంలో బాధపడకండి, స్కూలుకు వెళ్ళకపోతే ఇంటి దగ్గరే చదివి పరీక్షలు రాస్తుంది. లేదు వచ్చే ఏడయినా వెళ్ళదా, ఏదో చేస్తాం. మానేస్తామా... లావణ్యని ముద్దుగా బొద్దుగా వుందని 'లావూ... లావూ' అని ఎంతలా మురిసిపోయాం. 'ఇప్పుడు వయసుకు మించిన ఎదుగు దలే ఈ అపవాదు తెచ్చింది! లేపోతే దాని వయసెంత? పన్నెండు... దాన్ని అనుమానించడమేంటి? మనిషి ఒళ్ళు చూసి లోకం ఏదో అంటుంది, ఇలాం టివి చూసి. అందుకే మన జాగ్రత్తలు మనం పడాలి. నీలాగే దాని గుండెలు ఎత్తు. దానికి నువ్వు లో బనియన్లు చిన్న పిల్లలా వాడనిస్తున్నావు. బ్రా టైటువి అయినా వేసిస్తే అణిచినట్టున్నా గుండె అగుపడదు..." గుసగుసగా చెప్పిన మాటలే లావణ్య వింది. ఆ మాటలే గుర్తుకొస్తున్నాయి.

వెల్లకిలా పడుకున్న లావణ్య దీర్ఘశ్వా సకు గుండెలు ఎగిరిపడుతున్నాయి. భారంగా వున్నాయి. అసహ్యంగా అని పించాయి. దుప్పటి ముసుగులోనే వెక్కి వెక్కి ఏడ్చింది. సినిమాల్లో పదే పదే ఆడాళ్ళ గుండెలు వూగుతుండడం... చూపడం జ్ఞప్తికి వచ్చాయి.

లావణ్య లేచేసరికి అందరూ నిద్ర లేచి వున్నారు. టీవీ కూడా!

చిన్నాగాడు దానికి తన గొంతు ఇచ్చాడు.

"ఇది మామూలు సబ్బుబిళ్ల. ఇదో లియల్ సబ్బు బిళ్ల. ఇద్దరు రెంటికీ పోటీ పెడుతున్నాలు. .. చకచకా..."

లావణ్య లేచి చూసింది. బాత్రూమ్ లోంచి వస్తోంది గొంతు.

"అయ్యో... సబ్బు బిళ్ల అలిగిపో తోంది... అయినా మలక పోవడం లేదు.. ఇదో ... కొంచమ్ చాలు ఎక్కువ మలగ... మచ్చ మాయం..."

లావణ్య వెళ్ళి చూసింది.

రంజని, రవళి పోటీపడి వుతుకుతు న్నారు. మధ్యలో చిన్నాగాడు డ్రాయరు వేసుకోకుండా పచార్లు చేస్తూ తీక్ష ణంగా చూస్తున్నాడు. వాడిలో నాన్నే కాదు, టీవీలో కనిపించే మగవాళ్ళూ వున్నారు.

'హు... చకచకా...' వేలెడెంత లేదు, వాడు చెవుతుంటే వాడి కంటే పెద్దవాళ్ళయి వుండి కూడా రంజని, రవళి చెమటలెక్కుతూ వుతుకుతు న్నారు. లావణ్య భరించలేకపోయింది. తమ్ముడ్ని చూస్తే భయమేసింది. ఇంట్లోకొచ్చి టీవిని చూస్తే ఆ భయం రెట్టింపు అయ్యింది. వళ్ళంతా వణి కింది. కంపరం వుట్టినట్టే వుంది. సెల్ఫ్‌లోని పలక తీసి టీవీ తెర మీద కొట్టింది. భళ్ళున అద్దాలు బద్దలై అంతవరకూ పిచ్చిగా గెంతుతున్న దెయ్యాలు మాయమయిపోయాయి.

చిన్నిగాడి గొంతు ఆగిపోయింది. అందరూ చుట్టూ చేరి అర్థంకాక ఆశ్చ ర్యంగా చూస్తున్నారు.

లావణ్యకు వణుకు తగ్గి మామూలు మనిషి అవుతోంది. ◒




## చూడుమరి

అపుడే ఊరువెళ్ళి వచ్చిన మతిమ రుపు ప్రొఫెసర్‌తో భార్య అంది. "ఏమండీ మన బాబు ఓ వారం రోజులుగా నడుస్తున్నాడండీ" "అలాగా. అయితే ఇపుడు చాలా దూరం వెళ్ళిపోయి వుంటాడు. తొందరగా వెదుకు."

– కె.వి.మధుసూదనరావు